క్లుప్తంగా

27న బార్ అసోసియేషన్ ఎన్నికలు

సత్తెనపల్లి: పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో ఈ నెల 27న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికలు జరుగుతాయని ప్రధాన ఎన్నికల అధికారి గుజ్జర్లపూడి మార్కురావు తెలిపారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ 2025–26 సంవత్సరానికి జరగాల్సిన ఎన్నికల షెడ్యూల్‌ను బుధవారం ఆయన విడుదల చేశారు. 17, 18 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ, 19న నామినేషన్ల పరిశీలన, 20న నామినేషన్ల ఉపసంహరణ, 21న పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా విడుదల చేయబడుతుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, న్యాయవాదులు ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి సహకరించాలని కోరారు. ఆయనతో పాటు సహాయ ఎన్నికల అధికారి నల్లిబోయిన ఆంజనేయులు ఉన్నారు.

బాలికలకు పరీక్ష మెటీరియల్ అందజేత

క్రోసూరు: స్థానిక కేజీబీవీ పాఠశాలలో సత్తెనపల్లికి చెందిన శ్రీ సాయి కృష్ణ డెంటల్ కేర్ హాస్పిటల్ సహకారంతో సత్తెనపల్లి హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. బుధవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సాయి కృష్ణ డెంటల్ కేర్ హాస్పిటల్ వైద్యులు ఎం.తేజస్విని పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఎల్లప్పుడు తమ శక్తి సామర్థ్యాలపై నమ్మకం ఉంచుకోవాలన్నారు. ఆడపిల్లలు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వారోత్సవాలలో భాగంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్స్‌పాల్ అనూష, ఉపాధ్యాయులు, ఎస్సీ, ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు జి.దాసు, హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు, టీచర్ మస్తాన్, రమేష్ బాబు, ఎం.భాగ్యమ్మ, విజయ్ కుమారి, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు గంగమ్మతల్లి తిరునాళ్ల



అచ్చంపేట: మండలంలోని ఓర్వకల్లులో 150 అడుగుల కొండ సారంగంలో స్వయంభుగా వెలసిన గంగాదేవి పేరంటాళ్లమ్మ నెల తిరునాళ్లను 13న అంటే గురువారం నిర్వహించేందుకు దేవదాయ శాఖాధికారులు సర్వం సిద్ధం చేశారు. ప్రతి ఏటా మాఘ శుద్ధ పౌర్ణమి నాడు అమ్మవారి తిరునాళ్లను నిర్వహించి, మరసటి నెలలో నెల తిరునాళ్ల నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారం. అమ్మవారిని కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా, పాడిపంటలు ఇచ్చే అమ్మగా, సంతాన లక్ష్మిగా ఈ ప్రాంత ప్రజలు కొలుస్తారు. విజయవాడ కనకదుర్గమ్మతల్లికి ఎంతటి ప్రాముఖ్యత ఉందో ఓర్వకల్లు గంగమ్మతల్లికి అంత ప్రాముఖ్యత ఉన్నదని భక్తులు విశ్వాసం. అమ్మవారికి భక్తితో పూజలు నిర్వహించి, నిష్టతో దర్శంచుకుని, కోర్కెలు కోరుకుంటే నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. పెళ్లికాని అమ్మాయిలకు సకాలంలో వివాహం అవుతుందని, సంతానం లేని దంపతులు అమ్మవారిని దర్శించుకుని ఒక రోజు ఆలయ ప్రాంగణంలో నిద్ర చేస్తే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. అమ్మవారికి నెల రోజుల వ్యవధిలో మళ్లీ నెల తిరునాళ్ల చేయడం జరుగుతుంది.

పెరిగిన విద్యుత్ చార్జీలతో ప్రజలు బెంబేలు



సత్తెనపల్లి: పెరిగిన విద్యుత్ చార్జీలతో విద్యుత్ వినియోగదారులు బెంబేలెత్తుతున్నారని, ఒకరు ఉన్న ఇంటికి ఒక బల్బు, ఒక ఫ్యానుకే రూ.998 బిల్లు రావడంతో ఆ ఇంటి యజమాని బెంబేలెత్తుతున్నారని సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ కుమార్ అన్నారు. విద్యుత్ చార్జీలు, స్థానిక ప్రజా సమస్యలపై సీపీఎం చేపట్టిన ప్రచార యాత్ర బుధవారం పట్టణంలోని కొత్తపేటలో సాగింది. ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రచార యాత్రలో పట్టణంలోని కొత్తపేటలో 10 ఇళ్లకు వచ్చిన బిల్లులను పరిశీలించగా మొత్తం రూ.6 వేలు అదనంగా బిల్లు వచ్చిందని, అంటే సగటున ప్రతిబిల్లుకు రూ.600 చొప్పున అదనంగా వచ్చిందన్నారు. సత్తెనపల్లి పట్టణంలో సుమారు 10 వేల కనెక్షన్‌లకు రూ.60 లక్షల ప్రతి నెలా పట్టణ ప్రజలు అదనంగా బిల్లులు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు పెంచినప్పుడు బాదుడే బాదుడు అనే కార్యక్రమాన్ని చేపట్టి ఆ ప్రభుత్వంపై దుమారం లేపిన కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను ఈ విధంగా పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల, నాయకులు ఆర్.పురుషోత్తం, జె.రాజ్ కుమార్, డి.వెంకటేశ్వర్లు, జి.రజిని, పి.రామారావు, సీహెచ్ ఆంజనేయులు, స్థానిక విద్యుత్ వినియోగదారులు అంజనీదేవి, సుజాత, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం చెలగాటం



యువత పోరులో యువతతో కలిసి అడుగులు వేస్తున్న డాక్టర్ సుధీర్ భార్గవ్‌రెడ్డి



పెదకూరపాడు నుంచి యువత పోరుకు తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డి
- 'యువత పోరు'కు నియోజకవర్గం నుంచి భారీగా తరలిన పార్టీ శ్రేణులు

సత్తెనపల్లి: విద్యార్థుల భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ పిలుపు మేరకు 'యువత పోరు'లో పాల్గొనేందుకు సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి బుధవారం నరసరావుపేటకు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ గడచిన తొమ్మిది నెలలుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా కూటమి ప్రభుత్వం వేధిస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు భృతి ఇస్తామంటూ మోసం చేశారని దుయ్య బట్టారు. ఎన్నికల సమయంలో మోసపూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కారన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెనకు సంబంధించి రూ.4,600 కోట్లు ఇవ్వాల్సి ఉన్నా ఇంతవరకు దాని ఊసే ఎత్తడం లేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తే అందులో 5 కళాశాలల్లో అడ్మిషన్లు ప్రారంభమైన దశలో మొత్తం మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడానికి కూటమి ప్రభుత్వం ఎత్తులు వేస్తుందన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్లకార్డులతో యువతతో కలిసి నరసరావుపేటలో యువత పోరులో పాల్గొనేందుకు ఆయన పయనమై వెళ్లారు. ఆయనతోపాటు పార్టీ శ్రేణులు, యువకులు ఉన్నారు.

యువత పోరుకు తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

అచ్చంపేట: కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు, యువతకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టేందుకు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో చేపట్టిన యువత పోరుకు అచ్చంపేట మండలం నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, విద్యార్థులు, యువకులు తరలి వెళ్లారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000 చొప్పున గత 8 నెలల కాలానికి రూ.24 వేలు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. తరలివెళ్లిన వారిలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ గంగసాని నరశింహారెడ్డి, కేవీ పాలెం మాజీ సర్పంచ్ సుంకర శ్రీనివాసరెడ్డి, అచ్చంపేట సర్పంచ్ జాని, మాజీ సర్పంచ్ కంబాల వీర బాబులతో పాటు నిరుద్యోగ యువకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసింది: ఎంపీపీ

పెదకూరపాడు: కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, యువతకు నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన వెంటనే చెల్లించాలని పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య డిమాండ్ చేశారు. పెదకూరపాడు మండలం నుంచి మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత పోరుకు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు బుధవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బెల్లంకొండ మీరయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు వెంటనే చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ పోరాడుతుందన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. తరలివెళ్లిన వారిలో మైనేని నరేంద్ర, బచ్చు హనుమంతురావు, భయంకర్ సుభాని, నల్లపాటి యోహాన్, షేక్ ఆదం, చిట్టిబాబు, తెనాలి శ్రీనివాసరారెడ్డి, కొండలు, షేక్ బాజీ, నాగయ్య, పెద్దింటి భాస్కరరావు, ఎంపీటీసీలు షేక్ బుడ్డా, మాంచాల బాబు, యాండ్లూరి నాగమల్లేశ్వరరావు, కసారబాధ వెంటకేశ్వర్లు, గోగులపాటి నరసింహారావు, గణేష్ మాధవరావు, షేక్ బాషా, కొండమీద వెంకటేశ్వర్లు, వేమవరపు నాగేశ్వరరావు, మన్నవ జోసఫ్, కంచర్ల అచ్చుత్‌రావు, షేక్ యాసిన్, బత్తుల జయ్యమ్మ, దేవళ్ల సాంబశివరావు, చాట్ల జోజి, గల్లా వెంకటేశ్వర్లు, పమిడాల శివయ్య, చెరుకూరి అప్పారావు, వెలితోటి చిన్నబాబు, గుడిపూడి అశోక్, తాళ్లూరి చింతయ్య, మణికంత ఉన్నారు.

విద్యుత్, విజిలెన్స్ అధికారుల విస్తృత తనిఖీలు



వివరాలు వెల్లడిస్తున్న విద్యుత్ శాఖ, విజిలెన్స్ అధికారులు

నకరికల్లు: విద్యుత్ చౌర్యానికి పాల్పడినా, విద్యుత్ వినియోగంలో నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం, ఆపరేషన్ విభాగం పల్నాడు జిల్లా పర్యవేక్షణ ఇంజనీర్ పి.విజయ్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని నకరికల్లు, చేజర్ల, చాగల్లు, కొత్త కాలనీ, శాంతినగర్, నర్సింగపాడు, గుండ్లపల్లి, కండ్లకుంట, కుంకలగుంట, చల్లగుండ్ల, తురకపాలెం గ్రామాల్లో ఏక సమయంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇంటింటికి వెళ్లి మీటర్ పనితీరు, గత, ప్రస్తుత రీడింగ్, కేటగిరీ, వినియోగ అనుమతులు, బిల్లుల బకాయిలు తదితర అంశాలపై తనిఖీలు చేపట్టారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ వెంకటేశ్వరరావు, పోలీస్ ఇన్స్‌పెక్టర్ డి.వెంకన్న చౌదరి, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబొట్లు సంయుక్తంగా 49 బృందాలతో 2,806 సర్వీసులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 15 మందికి రూ.2.85 లక్షలు, అనుమతించిన లోడు కన్నా అదనంగా వినియోగిస్తున్న 94 మందికి రూ.2.62 లక్షలు, మీటర్ లేకుండా విద్యుత్ వినియోగిస్తున్న 26 మందికి రూ.34 వేలు, ఇతర కేటగిరీలో విద్యుత్ వాడుకుంటున్న ఇద్దరికి రూ.15 వేలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. మొత్తం రూ.5.96 లక్షల అపరాధ రుసుం విధించినట్లు చెప్పారు. తనిఖీల్లో డీఈఈలు కె.రవికుమార్, ఎన్.మల్లిఖార్జున, ప్రసాద్, బి.వెంకటేశ్వరరెడ్డి, ఏఈలు కె.కోటేశ్వరరావు, ఎ.చంద్రశేఖర్, ఎం.సతీష్‌కుమార్, యు.శివశంకర్, ఆపరేషన్ ఏఈ షేక్ గౌస్, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



ప్రతిష్ఠా మహోత్సవంలో శైవక్షేత్రం పీఠాధిపతి

క్రోసూరు: క్రోసూరు శివారు ప్రధాన రహదారిపై, చెరువు కట్ట వద్ద 32 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మూడు రోజులుగా హోమాలు, యజ్ఞాలు చేపట్టి మేళతాళాల నడుమ భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వహించింది. తాళ్లాయపాలెం శైవక్షేత్రం పీఠాధిపతి శివస్వామి చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భారీగా అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంచేటి సాయిబాబు, కాంద్రు కాశియ్య, సిద్దు కామేశ్వరాచారి, కె.కొండలరావు, వి.బాలకృష్ణ, ఎం.నాగేశ్వరరావు, కె.అంజిరెడ్డి, బి.వెంకటేశ్వర శర్మ తదితరులతో పాటు భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

నెలాఖరు వరకే సాగు నీరు విడుదల

ఇరుకుపాలెం(ముప్పాళ్ళ): సాగర్ ఆయకట్టు పరిధిలోని కాల్వలకు ఈ నెలాఖరు వరకు మాత్రమే సాగు నీరు విడుదలవుతుందని, అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకొని పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.అరుణ చెప్పారు. మండలంలోని ఇరుకుపాలెం, మాదల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఏఓ అరుణ మాట్లాడుతూ సాగు నీటిని వృధా చేయకుండా అవసరం మేరే వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా 11 అంకెల గుర్తింపు సంఖ్య కోసం ఆధార్, సర్వే నెంబర్, ఫోన్‌తో వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వీఏఏ వెంకటనారాయణ, రైతులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం.. విలువలు, విశ్వసనీయతే వైఎస్సార్‌సీపీ అజెండా



పెదకూరపాడులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మీరయ్య, పార్టీ నేతలు



నకరికల్లులో కేక్ కట్ చేస్తున్న మండల కన్వీనర్ రాఘవరెడ్డి, నాయకులు

- ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య
- ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

పెదకూరపాడు: పేదల సంక్షేమం, విలువలు, విశ్వసనీయతే వైఎస్సార్‌సీపీ అజెండా అని పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీగా బాణసంచా కాల్చారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిందన్నారు. పార్టీ నేతలు మైనేని నరేంద్ర, బచ్చు హనుమంతురావు, భయంకర్ సుభాని, నల్లపాటి యోహాన్, షేక్ ఆదం, చిట్టిబాబు, తెనాలి శ్రీనివాసరారెడ్డి, కొండలు, షేక్ బాజీ, నాగయ్య, పెద్దింటి భాస్కరరావు, ఎంపీటీసీలు షేక్ బుడ్డా, మాంచాల బాబు, యాండ్లూరి నాగమల్లేశ్వరరావు, కసారబాధ వెంకటేశ్వర్లు, గోగులపాటి నరసింహారావు, గణేష్ మాధవరావు, షేక్ బాషా, కొండమీద వెంకటేశ్వర్లు, వేమవరపు నాగేశ్వరరావు, మన్నవ జోసఫ్, కంచర్ల అచ్యుత్‌రావు, షేక్ యాసిన్, బత్తుల జయ్యమ్మ, దేవళ్ల సాంబశివరావు, చాట్ల జోజి, గల్లా వెంకటేశ్వర్లు, పమిడాల శివయ్య, చెరుకూరి అప్పారావు, వెలితోటి చిన్నబాబు, గుడిపూడి అశోక్, చింతయ్య, మణికంఠ పాల్గొన్నారు.

అమరావతిలో...

పెదకూరపాడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం అమరావతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ భవిరిశెట్టి హనుమంతురావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హనుమంతురావు మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం నిలిచే పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు మంగిశెట్టి కోటేశ్వరరావు, షేక్ హస్మీ, ఆళ్ల లక్ష్మీనారయణ, నాయుడు రాంబాబు, పలుకూరి రోశిబాబు, గుబ్బా కృష్ణయ్య, ఆళ్ల శ్రీనివాసరెడ్డి, వెంపా వాసు, షేక్ ఆదాం, రంగిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

అచ్చంపేటలో...

అచ్చంపేట: స్థానిక దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ముందుగా వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పార్టీ ఆశయాలను, ఆకాంక్షలను పలువురు వక్తలు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తుమ్మా విజయప్రతాప్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ గంగసాని నరసింహారెడ్డి, జిల్లా బీసీ సెల్ కన్వీనర్ సాతర్ల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ భూక్యా కృష్ణానాయక్, అచ్చంపేట సర్పంచ్ షేక్ జాని, మాజీ సర్పంచ్ కంభాల వీరబాబు, తాళ్లచెరువు సర్పంచ్ అర్లారెడ్డి, కేవీపాలెం మాజీ సర్పంచ్ సుంకర శ్రీనివాసరెడ్డి, మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ బీరువాల జాని, మైనార్టీ నాయకులు కమల్‌సైదా, టౌన్ పార్టీ కన్వీనర్ షేక్ సైదావలి, దండా సత్యనారాయణరెడ్డి, నల్లపాటి సూర్యనారాయణ, బచ్చు మహేశ్వరరావు, షేక్ సుభాని, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ తిమోతి, కొంపెర్ల రోశయ్య, గౌటిక శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

క్రోసూరులో...

క్రోసూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రమైన క్రోసూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు వెలది అప్పారావు పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎన్నో పోరాటాలు చేసి నిలబడిందన్నారు. వైఎస్సార్‌సీపీకి ప్రజల మనుసుల్లో సుస్థిర స్థానం ఉందన్నారు. ముందుగా భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జెడ్పీటీసీ షేక్ గఫూర్, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, షేక్ ఖాదర్, సొసైటీ మాజీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, యార్డు మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాసరెడ్డి, పట్టేల శ్రీనివాసరావు, ఎంపీటీసీ వేణుగోపాలరెడ్డి, కాల్వపల్లి సురేంద్రరెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ గుడిపాడు షేక్ ఖాజా, నాగవరం మాజీ సర్పంచ్, నాయకులు దేవదానం, ఏడుకొండలు ఎస్సీ సెల్ నాయకులు గార్లపాటి దాసు, వెంకటేశ్వర్లు, చిన్నబాబు, నన్నే, భూక్యానాయక్, షేక్ బాజీ, షేక్ ఖలీల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజుపాలెంలో...

రాజుపాలెం: మండల కేంద్రం రాజుపాలెం బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవం మండల నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, పార్టీ సీనియర్ నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుకుట్ల చంద్రమౌళి, నాగేశ్వరరావు, మర్రి సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ హరి సూరమ్మ, ప్రత్తిపాటి కోటేశ్వరరావు, పాలువాయి ఆదినారాయణ, జంగం నరసింహారావు, చెవుల స్వామి, పొత్తూరి రామకృష్ణ, మాజీ సర్పంచ్ బండి కోటినాగిరెడ్డి, దేవరంపాడు సర్పంచ్ ప్రత్తిపాటి దీనమ్మ, మాజీ ఎంపీపీ వేల్పుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు, రఘునాథరావు, ఎస్‌కే సుభాని, శివారెడ్డి పాల్గొన్నారు.



అచ్చంపేటలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



అమరావతిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు హనుమంతురావు

ప్రజల పక్షాన నిలవడమే వైఎస్సార్‌సీపీ లక్ష్యం

బెల్లంకొండ: అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్నా... రాష్ట్రంలో ప్రజల పక్షాన నిలవడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ కావూరి షేక్ దరియా తెలిపారు. బుధవారం మండలంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన బెల్లంకొండలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొని జెండా ఎగురవేశారు. మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ జెండాను ఎగురవేసి, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ సిరిపురం మేస్త్రీ, సచివాలయ కన్వీనర్ గాదె మిల్లు వెంకటరెడ్డి, మౌలాలి, సర్పంచ్‌లు నరసింహానాయక్, కంభంపాటి పాప, మార్నెళ్ల సాంబశివారెడ్డి, బద్దూరి శేషిరెడ్డి, ఎంపీటీసీ రేగులగడ్డ శ్రీను, నాయకులు మేకల వెంకటేశ్వర్లు, సత్యనారాయణరెడ్డి, నాగుల్ మీరా, నాగిరెడ్డి, హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల కోసం ఆవిర్భవించిన పార్టీ వైఎస్సార్‌సీపీ

నకరికల్లు: అన్నదాతలు, పేద, బడుగు, బలహీన వర్గాల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మేడం ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు జక్కిరెడ్డి కోటిరెడ్డి, అంజిరెడ్డి, రేమిడిచర్ల కాశి, నాయకులు దూదేకుల బాషా, షేక్ సలీల్, కావేటి రామారావు, మద్దం సురేష్, కొత్తపల్లి ప్రసాద్, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, పాపిరెడ్డి, కంఠమనేని చందు, అవుదూరి అంజిరెడ్డి, కోనంకి ఆదినారాయణ, రుసుం శ్రీనివాసరావు, నరసారెడ్డి, దుర్గా నాయక్, చంద్రయ్య పాల్గొన్నారు.

ముప్పాళ్ళలో...

ముప్పాళ్ళ: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముప్పాళ్ళలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు రామలింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు అన్నపురెడ్డి సాయిరెడ్డి, కుందురువారిపాలెం సర్పంచ్ వెంకటప్పారెడ్డి, చాగంటివారిపాలెం మాజీ సర్పంచ్ మధిర రామకృష్ణారెడ్డి, కిక్కురు రామిరెడ్డి, చక్కెర లక్ష్మీరెడ్డి, గంజి శ్రీనివాసరావు, ప్రభాకరరెడ్డి, కానాల పుల్లారెడ్డి, చిమటా శ్రీనివాసరావు, చావా రమేష్, సింగయ్య, కనకం, బాలకోటి, మండల యూత్ సుభాని, శివరామిరెడ్డి, రామిరెడ్డి, షేక్ హుస్సేన్, ఖాశిం, మోర్తాల శివారెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షల మేరకు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం

వైఎస్సార్‌సీపీ నేత పక్కాల సూరిబాబు



సత్తెపల్లిలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో పార్టీ నాయకులు

సత్తెనపల్లి: ప్రజల ఆకాంక్షల మేరకు వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం జరిగిందని, ఇది ఓ సంచలనమని వైఎస్సార్‌సీపీ నేత పక్కాల సూరిబాబు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ జెండాను పట్టణ, మండల పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పక్కాల సూరిబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టడమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిందన్నారు. ఒకానొక దశలో పార్టీని నిర్వీర్యం చేయడానికి అనేక పార్టీలు, నాడు అధికారంలో ఉన్న నేతలు ప్రయత్నాలు చేశారన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినప్పటికీ వాటన్నింటినీ లెక్క చేయకుండా చరిత్ర తిరగరాసే విధంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేసి ప్రజా నేతగా గుర్తింపు పొందారన్నారు. ఎన్నికల సమయంలో బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం యువశక్తితో పాటు అన్ని వర్గాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, రమావత్ కోటేశ్వరరావు నాయక్, పెండెం బాబురావు, చిలుకా జైపాల్, కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, అచ్యుత శివప్రసాద్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నందిగం యల్లమంద, పెద్దింటి వెంకటేశ్వర్లు (చిట్టి), బండి మల్లికార్జున రెడ్డి, గద్దం వెంకటేశ్వర్లు, నల్లబోతు శివన్నారాయణ, ఘోర, సందెపోగు గాంధీ, వాకుమళ్ల చెంచిరెడ్డి, మండడపు సాయి, సంకుల తిరుమలరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రోసూరులో...



రాజుపాలెంలో...



బెల్లంకొండలో...

విశిష్ట గుర్తింపు సంఖ్యతో రైతులకు ప్రయోజనం



నకరికల్లు: భూమి ఉన్న ప్రతి రైతు రైతు సేవ కేంద్రాల్లోని సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్‌లో నమోదై 11 అంకెల రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు సూచించారు. మండలంలోని నర్సింగపాడు, త్రిపురాపురం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశిష్ట గుర్తింపు సంఖ్య పొందిన రైతులకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పంట రుణాలు, మద్దతు ధరకు పంట విక్రయించుకునేందుకు, 50 శాతం రాయితీపై యంత్ర పరికరాలు, ఈ పంట నమోదు వంటి ప్రయోజనాలు చేకూరతాయని అన్నారు. మండలంలో పీఎం కిసాన్ లబ్ధిదారులు 8,864 మంది ఉండగా వారిలో 6,450 మంది ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్‌లో రిజిస్టర్ అయినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై జిల్లా ఏడీఏ పి.ప్రవీణ్‌కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎం.డి.జాన్అహ్మద్, వీఆర్వో జి.మౌలాలి, రైతులు పాల్గొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



గోళ్ళపాడు(ముప్పాళ్ళ): మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లోని బంగారు ఆభరణాలు చోరీకి గురైన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన బండారు నాగలక్ష్మి మంగళవారం ఇంటికి తాళం వేసి నరసరావుపేటలో పనికి వెళ్లింది. ఈ క్రమంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి ముందు గేటు దూకి తలుపు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. అక్కడే ఉన్న బీరువా తాళం తీసుకొని బీరువాను తెరిచి అందులోని 5 సవర్ల బంగారు ఆభరణాలు, 2 జతల వెండి పట్టీలు, రూ.5 వేలు అపహరించుకొని వెళ్లినట్లు ఎస్సై వి.సోమేశ్వరరావు తెలిపారు. నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. విచారణలో భాగంగా క్లూస్ టీంను పిలిపించి దర్యాప్తు చేపట్టారు.